సంపుటి :02 సంచిక :95 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 26


గరిష్ఠం : 34



## ప్రజల్లో ధైర్యం కలిగించడానికే కవాతు

ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు ప్రారంభించిన వరంగల్ సీపీ

04



శుక్రవారం 30, మే 2025



వదిన స్థానంలో మరదలు!

- రేషన్ దుకాణం డీలర్ మార్పులో నిబంధనలకు నీళ్లు
- కొనసాగుతున్న డీలర్ స్థానంలో మరొకరి నియామకం
- హనుమకొండ జిల్లాలో చర్చనీయమైన అనూహ్య మార్పు
- విస్మయపరిచిన కొందరు రెవెన్యూ అధికారుల తీరు

- విధి నిర్వహణలో కొందరు అధికార దుర్వినియోగం
- చర్యలు లేకపోవడంతో సమర్థించుకుంటున్న వైనం
- విచారణ జరిపిస్తే వెలుగులోకి రానున్న వాస్తవం
- స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు వేడుకలు


02




# కలెక్టర్ గారు చర్య తీసుకోండి ప్లీజ్

### నిబంధనలకు విరుద్ధంగా రేషన్ షాపు డీలర్ మార్పు

వివిధ ప్రభుత్వ శాఖల్లో కొందరు అధికారులు విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. నవ్విపోదురు గాక మాకేమిటి అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఇదే జరిగింది. ఇక్కడ ఒక రేషన్ దుకాణం డీలర్ నియామకంలో రెవెన్యూ శాఖ అధికారులు నిబంధనలకు నీళ్లొదిలారు. రేషన్ దుకాణం డీలర్ ఉండగానే సదరు డీలర్ స్థానంలో మరో డీలర్ ను నియమించి తమ ప్రత్యేకత చాటారు. కొద్ది నెలల క్రితం శాయంపేట మండలం జోగంపల్లి గ్రామంలోని రేషన్ దుకాణం డీలర్ మార్పు జరిగింది. ఈ దుకాణం (నెంబర్ 2162018) డీలర్ గా ఉన్న చెక్క రజిత స్థానంలో ఆమె మరదలు చెక్క రమ్య నియామకం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక రేషన్ దుకాణం డీలర్ చనిపోతే ఆ కుటుంబంలోని వారసుల్లో ఒకరిని సదరు డీలర్ స్థానంలో డీలర్ గా నియమించే అవకాశం ఉంది. కానీ జోగంపల్లి గ్రామంలోని రేషన్ దుకాణం డీలర్ చెక్క రజిత ఉండగానే ఈమె స్థానంలో ఆ కుటుంబంలోని రజిత మరదలు రమ్యను నియమించి అధికారులు నిబంధనలకు పాతరేశారు. -అక్షరదర్బార్, హనుమకొండ




చక్రం తిప్పుతున్న ఏఓ, క్లర్క్

# దొంగ ఆర్‌సీలు నకిలీ పర్మిట్లు

హనుమకొండ, వరంగల్ రవాణా శాఖ కార్యాలయంలో దొంగ ఆర్ సీలు, నకిలీ పర్మిట్ల వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా నడుస్తుంది. అక్రమార్జనకు అలవాటు పడిన సిబ్బంది, ఏజెంట్లతో కుమ్మక్కై వాహన దారులను నిలువు దోపిడీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీన్ని అరికట్టాల్సిన అధికారులు సైతం ముడుపులు తీసుకుని అంతా సవ్యంగానే ఉన్నట్లు నటిస్తున్నట్లు తెలుస్తోంది.

- అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి

- ఏజెంట్లతో మిలాఖత్
- అనుమతి లేని ఆటోలకు ప్రొసీడింగ్స్
- ఆర్ టీఏ ఆఫీసులో నయా దందా

03





## రుద్రమదేవి, కాళోజీ చిత్రాలకు గద్దర్ అవార్డులు

- ఒక చిత్రం కాకతీయ సామ్రాజ్ఞి రుద్రమపై..
- మరో చిత్రం ప్రజాకవి కాళోజీనారాయణరావుపై..
- జూన్ 14న అవార్డులు అందుకోనున్న చిత్ర నిర్మాతలు, దర్శకులు

02

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డుల తరహాలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజావాగ్గేయకారుడు గద్దర్ పేరిట ఏటా సినీ అవార్డులు ప్రకటించింది. ఈ జాబితాలో కాకతీయ వంశస్తురాలు, రాణి రుద్రమదేవిపై ప్రముఖ దర్శకుడు తీసిన 'రుద్రమదేవి' చిత్రం స్థానం సంపాదించుకున్నది. 2015లో విడుదల ఉత్తమ ప్రథమ చిత్రంగా ఈ చిత్రం ఎంపికైంది. అలాగే ఓరుగల్లు పోరాటాల సారథి, సాంస్కృతిక వారధి కాళోజీపై దర్శకుడు ప్రభాకర్ జైనీ తీసిన 'ప్రజాకవి కాళోజీ' అనే చిత్రం స్పెషల్ జ్యూరీ అవార్డు సొంతం చేసుకున్నది. -అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

## వెలమ సంఘంలో ఎలక్షన్ వే'ఢీ'

1న ఉమ్మడి వరంగల్ జిల్లా సంక్షేమ సంఘం ఎన్నిక

- అధ్యక్ష పదవికి బరిలో ఇద్దరు అభ్యర్థులు
- మధుసూదన్ రావు వర్సెస్ వెంకటేశ్వర్ రావు
- కార్యవర్గ సభ్యుల పోటీలో 17 మంది

04

## మళ్లీ నీరుగారిన ఆశావహుల ఆశలు

- సీఎం రేవంత్ హస్తిన పర్యటన వాయిదా
- ఏఐసీసీ చీఫ్ ఖర్గే అపాయింట్మెంట్ దొరికేనా ?
- పీసీసీ పదవుల కేటాయింపుపై కొనసాగుతున్న ప్రతిష్టంభన

03



## రుద్రమదేవి, కాళోజీ చిత్రాలకు

# గద్దర్ అవార్డులు

- ఒక చిత్రం కాకతీయ సామ్రాజ్ఞి రుద్రమపై..
- మరో చిత్రం ప్రజాకవి కాళోజీ నారాయణరావుపై..
- జూన్ 14న అవార్డులు అందుకోనున్న చిత్ర నిర్మాతలు, దర్శకులు

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నంది అవార్డుల తరహాలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజావాగ్గేయకారుడు గద్దర్ పేరిట ఏటా సినీ అవార్డులు ప్రకటించింది. దీనిలో భాగంగానే గురువారం 2024లో విడుదలైన సినిమాలకు సంబంధించిన అవార్డులను ప్రకటించింది. ఈ పరంపరలోనే 2014 నుంచి 2023 వరకు సెన్సార్ అయిన సినిమాల్లో ఉత్తమ చిత్రాల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాను శుక్రవారం హైదరాబాద్లో ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్రాజుతో కలిసి జ్యూరీ కమిటీ ఛైర్మన్ మురళీమోహన్ ప్రకటించారు. ఈ జాబితాలో కాకతీయ వంశస్తురాలు, రాణి రుద్రమదేవిపై ప్రముఖ దర్శకుడు గుణ శేఖర్ తీసిన 'రుద్రమదేవి' చిత్రం స్థానం సంపాదించుకున్నది. 2015లో విడుదల ఉత్తమ ప్రథమ చిత్రంగా ఈ చిత్రం ఎంపికైంది. అలాగే ఓరుగల్లు పోరాటాల సారథి, సాంస్కృతిక వారధి కాళోజీపై దర్శకుడు ప్రభాకర్ జైనీ తీసిన 'ప్రజాకవి కాళోజీ' అనే చిత్రం స్పెషల్ జ్యూరీ అవార్డు సొంతం చేసుకున్నది. దర్శక, నిర్మాతలు వచ్చే నెల 14న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో పాటు అతిరథ మహారథుల చేతుల మీదుగా పురస్కారాలు అందుకోనున్నారు.









## కలెక్టర్ గారు..

# చర్య తీసుకోండి ప్లీజ్

- నిబంధనలకు విరుద్ధంగా రేషన్ షాపు డీలర్ మార్పు
- విధి నిర్వహణలో కొందరు అధికార దుర్వినియోగం
- చర్యలు లేకపోవడంతో సమర్థించుకుంటున్న వైనం
- విచారణ జరిపిస్తే వెలుగులోకి రానున్న వాస్తవం
- స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల వేడుకలు



వదిన స్థానంలో మరదలు!

- రేషన్ దుకాణం డీలర్ మార్పులో నిబంధనలకు నీళ్లు
- కొనసాగుతున్న డీలర్ స్థానంలో మరొకరి నియామకం
- హనుమకొండ జిల్లాలో చర్చనీయమైన అనూహ్య మార్పు
- విస్మయపరిచిన కొందరు రెవెన్యూ అధికారుల తీరు

> 03

వివిధ జిల్లాల్లో పలు రేషన్ షాపుల డీలర్లు మృతి చెందారు. వీరి స్థానంలో కొత్త డీలర్ల నియామకం జరగటం లేదు. చివరకు తమకు తమకు అవకాశం కల్పించాలని కోరుతూ చని పోయిన డీలర్ల వారసులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఏళ్ల నుంచి ఇలాంటి వినతులు పేరుకు పోతున్నాయి. సంబంధిత రెవెన్యూ అధికారులు పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదు. ఖాళీగా ఉన్న డీలర్ల నియామ కానికి నోటిఫికేషన్ ఇవ్వటం, భర్తీ చేయటం గాని జరగడం లేదు. ఇతర డీలర్లకు ఇంఛార్జి బాధ్యతలు అప్పగించి రేషన్ దుకాణాలు నిర్వ హిస్తుండటం ద్వారా వ్యవస్థను నెట్టుకొస్తు న్నారు. అయితే హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండలంలో జరిగిన ఓ ఘటన విస్మయ పరుస్తుంది. ఇక్కడ ఒక రేషన్ డీలర్ స్థానంలో అనూహ్యంగా మరో డీలర్ నియామకం జరిగింది. కొనసాగుతున్న డీలర్ స్థానంలో మరొకరిని నియమించి రెవెన్యూ అధికారులు కొందరు ప్రభుత్వ నిబంధనలకు

అక్షరదర్బార్, హనుమకొండ : వివిధ ప్రభుత్వ శాఖల్లో కొందరు అధికారులు విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. నవ్విపోదురు గాక మాకేమిటి అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఇదే జరిగింది. ఇక్కడ ఒక రేషన్ దుకాణం డీలర్ నియామకంలో రెవెన్యూ శాఖ అధికారులు నిబంధనలకు నీళ్లొదిలారు. రేషన్ దుకాణం డీలర్ ఉండగానే సదరు డీలర్ స్థానంలో మరో డీలర్ ను నియమించి తమ ప్రత్యేకత చాటారు. కొద్ది నెలల క్రితం శాయంపేట మండలం జోగంపల్లి గ్రామంలోని రేషన్ దుకాణం డీలర్ మార్పు జరిగింది. ఈ దుకాణం (నెంబర్ 2162018) డీలర్ గా ఉన్న చెక్క రజిత స్థానంలో ఆమె మరదలు చెక్క రమ్య నియామకం జరిగింది. ప్రభుత్వ నిబంధ నల ప్రకారం ఒక రేషన్ దుకాణం డీలర్ చనిపోతే ఆ కుటుంబంలోని వారసుల్లో ఒకరిని సదరు డీలర్ స్థానంలో డీలర్ గా నియమించే అవకాశం ఉంది. కానీ జోగంపల్లి గ్రామంలోని రేషన్ దుకాణం డీలర్ చెక్క రజిత ఉండగానే ఈమె స్థానంలో ఆ కుటుంబం లోని రజిత మరదలు రమ్యను నియమించి అధికా రులు నిబంధనలకు పాతరేశారు.

**- వెలుగులోకి వచ్చినా...**

ఇటీవల ఈ అక్రమ భాగోతం 'అక్షరదర్బార్' పత్రిక కథనం ద్వారా వెలుగులోకి వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు చర్యలేమి తీసుకోవడం లేదు. ఈ వ్యవ హారంలో క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పాత్ర ఉన్నట్లు ప్రచారంలో ఉంది. ఈ రేషన్ షాపు డీలర్ మార్పు జరిగిన సమయంలో ఉన్న అధికారులే ప్రస్తుతం విధుల్లో కొనసాగుతున్నందున చర్యల దిశగా అడుగులు పడటం లేదని తెలిసింది. ఈ అక్రమ భాగోతం వెనక పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు స్థానికంగా టాక్ ఉంది. అంతేకాదు నిబం ధనలకు విరుద్ధంగా జోగంపల్లి డీలర్ మార్పు జరిగిం దనే విషయం బయటకు వచ్చిన తర్వాత అప్రమత్త మైన అక్రమార్కులు ముందు జాగ్రత్తగా విందు కార్య క్రమాలకు తెరలేపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన జోగంపల్లి రేషన్ షాపు డీలర్ మార్పుపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జోగంపల్లి రేషన్ షాపు డీలర్ మార్పుపై విచారణ జరిపించాలని, నిబంధనలు ఉల్లంఘించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు.

## ఉద్యమకారుల హామీలను

# అమలు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం

అక్షర దర్బార్,ఆత్మకూర్ : తెలంగాణ ఉద్యమకార్ల కు ఇచ్చిన హామీలను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లోపు ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యమకారులకు 250 గజాల స్థలంతోపాటు, రూ.25వేల పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని, పదివేల కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్న హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అధికారం లోకి వచ్చి 18 నెలలు దాటినా ఉద్యమకారుల గురించి పట్టించుకోక పోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఉద్యమ కారులను గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎండి బాబు మియాా (చిరు ), మండల ప్రధాన కార్యదర్శి దుంక దువ్వ రాజయ్య,అంకతి రవి,లక్కర్స్ లింగమూర్తి పాల్గొన్నారు.

## కృత్రిమ కొరత సృష్టిస్తే

# చర్యలు తప్పవు

**పోలీసు, వ్యవసాయ శాఖ హెచ్చరిక**



అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం, పరకాల పట్టణంలో విత్తన దుకాణాలను పోలీసు, వ్యవసాయ శాఖ శుక్రవారం సంయుక్తంగా తనిఖీ నిర్వహించడం జరిగి నది. దీనిలో భాగంగా ఏసిపి సతీష్ బాబు ,సిఐ క్రాంతికుమార్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తనిఖీ నిర్వహించడం జరిగినది. వారు మాట్లాడుతూ విత్తన డీలర్లు ఎలాంటి నకిలీ విత్తనాలు, గడువు దాటిన విత్తనాలను అమ్మకూడదని, స్టాక్ బోర్డు నిర్వహణ, స్టాక్ రిజిస్టర్లు నిర్వహణ, రైతుకు సక్రమంగా బిల్లులు ఇవ్వాలని, కృత్రిమ కొరత సృష్టించిన అధిక ధరలకు విత్తనాలు నమ్మిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను

# ఘనంగా నిర్వహించాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాల యంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమాచార, డిఆర్డీఏ, సంక్షేమ, అటవీ, ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదే శించారు. అమరవీరుల స్తూపం, డా బిఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. వేడుకలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అట వీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## పంపిణీకి సిద్ధంగా

# ఉచిత పాఠ్యపుస్తకాలు



అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి: తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థు లకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మొగుళ్ళ పల్లి మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న 37 ప్రభుత్వ పాఠశాలలకు నేటి నుంచి ప్రధానోపా ధ్యాయులకు సూచించిన తేదీలలో తీసుకెళ్లా లని సూచించారు. ప్రధానోపాధ్యాయులు జూన్ 6 నుండి జరిగే బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం విద్యార్థులకు అందజేయాలని కోరారు.

## షహీద్ గోడిశాల అరవింద్ గౌడ్

# 26వ వర్ధంతి

అక్షర దర్బార్, పరకాల : బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో శుక్రవారం నర హంతక నక్సలైటు గుండాలచే హత్య చేయబడ్డ భరత మాత ముద్దుబిడ్డ షహీద్ గోడిశాల అరవింద్ గౌడ్ 26వ వర్ధంతి సందర్భంగా బిజెపి పరకాల పట్టణ కుటుంబ సభ్యులు అరవింద్ మేనల్లుడు పోశాల ఆదిత్య అరవింద్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.సిరంగి సంతోష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల సంస్మరణ పరకాల అధ్యక్షులు దేవునూరి మేఘనాథ్, బిజెపి నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, జయంతి లాల్,చందుపట్ల రాజేందర్ రెడ్డి, మార్త రాజభ ద్రయ్య, కాచం గురు ప్రసాద్, దార్నా నారాయణదాసు, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మిడిదొడ్డి నరేష్, నాగెల్లి రంజిత్,పాపుశెట్టి శ్రీనివాస్,గంథ్ర శ్రీనివాస్ రెడ్డి, కానుగుల గోపీనాథ్,ఆర్ పి సంగీత, సయ్యద్ గలిఫ్, వెనిశెట్టి రాజేష్,పాలకుర్తి ప్రతాప్,వనం రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



అక్షర దర్బార్, రేగొండ: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని రేగొండ ఎస్సై సందీప్ కుమార్,మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువులు,విత్తనాల దుకాణాదారులకు అవగాహన సదస్సు నిర్వహించి పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు డీలర్ షాపు నందు స్టాక్ రికార్డులు, బిల్స్ పరిశీలించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తన డీలర్లకు విత్తనాలు పర్మిషన్ ఉన్న కంపెనీ నుంచి మాత్రమే తీసుకోవాలన్నారు. సీడ్ లైసెన్స్ కొనుగోలు దారులకు కనిపించే విధంగా పెట్టాలని, ధరల పట్టిక రైతులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని హెచ్చరించారు. ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మితే చర్యలు తప్పవన్నారు.అదే విధంగా నిషేధిత బీటీ-3 విత్తనాలు ఎవరైనా అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు.



# దొంగ ఆర్ సీలు నకిలీ పర్మిట్లు

- చక్రం తిప్పుతున్న ఏఓ, క్లర్క్
- ఏజెంట్లతో మిలాఖత్
- అనుమతి లేని ఆటోలకు ప్రొసీడింగ్స్
- ఆర్ టీఏ ఆఫీసులో నయా దందా

అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి : హనుమకొండ, వరంగల్ రవాణా శాఖ కార్యాలయంలో దొంగ ఆర్ సీలు, నకిలీ పర్మిట్ల వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా నడుస్తుంది. అక్రమార్జనకు అలవాటు పడిన సిబ్బంది, ఏజెంట్లతో కుమ్ముక్కై వాహనదారులను నిలువు దోపిడీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీన్ని అరికట్టాల్సిన అధికారులు సైతం ముడుపులు తీసుకుని అంతా సవ్యంగానే ఉన్నట్లు నటిస్తున్నట్లు తెలుస్తోంది.





### సీజ్ చేసిన వాహనాలకు దొంగ ఆర్ సీలు

ఫైనాన్స్ పై వాహనాలు కొనుగోలు చేసిన వాహనదారులు సకాలంలో నెలవారీ వాయిదాలు కట్టని పక్షంలో సదరు ఫైనాన్స్ కంపెనీ వాళ్లు వాహనాన్ని సీజ్ చేస్తారు. ఈ విధంగా సీజ్ చేసిన బైక్స్, కార్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వేలం వేసి విక్రయిస్తారు. ఇలాంటి వాహనాలకు ఒరిజినల్ ఆర్ సీ ఉండదు. వేలంలో వాహనాన్ని కొనుగోలు చేసిన వ్యక్తి ఆర్ సీ కార్డు కోసం ఆర్ టీఏ ఆఫీసులో సంప్రదించినప్పుడు ఏజెంట్లు, సిబ్బందితో మిలాఖత్ అయి నకిలీ కార్డులు తయారు చేసి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నట్టు సమాచారం. అదే విధంగా మున్సిపాలిటీ అవతల నడపాల్సిన ఆటోలకు నకిలీ పర్మిట్లు ఇచ్చి వరంగల్ నగరంలో నడుపుకునేలా ప్రొసీడింగ్స్ ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### చక్రం తిప్పుతున్న ఏఓ

కార్యాలయంలో పెద్దన్న పాత్ర పోసిస్తున్న ఏఓ (అడ్మిన్స్ట్రేషన్ ఆఫీసర్ ) క్లర్క్ లతో జత కూడి అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతీ పనికి ఓ రేటు నిర్ణయించి ఏజెంట్ల ద్వారా లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నట్లు ఆఫీస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. డీటీఓ చేయాల్సిన పనులు సైతం ఆయనే చేసి పెడుతున్నట్లు సమాచారం. గతంలో ఇదే ఆఫీసులో కొంతమంది నకిలీ ఇన్సూరెన్స్ లు, ఆర్ సీలు తయారు చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేసి పట్టుకున్నారు. కొంతకాలం సైలెంట్ గా ఉన్న వాళ్లు ఇటీవల మళ్లీ అదే దందాను నడుపుతున్నట్లు సమాచారం.



# ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకు సీఎం ప్రత్యేక చొరవ

### కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పూనుకునే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చేయడం ప్రగతికి నిదర్శనంగా నిలిచిందన్నారు. పాలకుర్తి ప్రాంతానికి వచ్చే విద్యా ప్రగతిని ముఖ్యమంత్రికి వివరించి, త్వరలోనే నిర్మాణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యా కుసుమాలకు గౌడ ప్రతిభ పురస్కార అవార్డ్స్

**- తల్లిదండ్రులకు శాలువాలతో ఘనంగా సత్కారం**

అక్షరదర్బార్, సంగెం: గౌడ ప్రతిభ పురస్కార అవార్డ్స్ ప్రదానం కార్యక్రమం శుక్రవారం సంగెం మండలం గౌడ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఇంటర్మీడియట్ అత్యధిక మార్కులు సాధించిన ఆగపాటి అభిరామ్ మార్కులు 990 సంగెం, దోమ్మటి రాహుల్ 973, కత్తి రోహిత్ 952, సమ్మెట సాయిష 967, పదో తరగతి విద్యార్థులు జక్క విశ్వకేషన్ 561, దోమ్మడి సిద్దు 660, మెరుగు హర్షిత్ 554, కోతి నిహారిక 553, నాలం రోహిత్ 547కు షీల్డ్ అందజేసి శాలువతో వారిని, వారి తల్లి దండ్రులను ఘనంగా సత్కరించారు. గౌడ జాతి అభ్యున్నతికి తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువు, సంస్కారం నేర్పించి ఈ సమాజానికి మంచి పౌరులుగా తయారు చేసి, పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని విశ్రాంత ఉపాధ్యాయుడు, గోపా జిల్లా కమిటీ ప్రతినిధి గునిగంటి సాంబయ్య గౌడ్ అన్నారు. గోపా జిల్లా ఉపాధ్యక్షుడు గుల్లపల్లి ఉమెందర్ గౌడ్ మాట్లాడుతూ విద్య తోనే బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకొని , భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కక్కెర్ల శరత్ బాబు, ఆగపాటి రాజు, పులి రాజశేఖర్, కోడూరి వెంకట్, గోడిశాల జీవన్ గౌడ్, చెరుకు యాదగిరి, కత్తి రమేష్, మచ్చ వెంకన్న, గుల్లపల్లి శ్రీనివాస్, కోతి సతీష్ తదిరులు పాల్గొన్నారు.



# మళ్లీ నీరుగారిన ఆశావహుల ఆశలు

- సీఎం రేవంత్ హస్తిన పర్యటన వాయిదా
- ఏఐసీసీ చీఫ్ ఖర్గే అపాయింట్మెంట్ దొరికేనా ?
- పీసీసీ పదవుల కేటాయింపుపై కొనసాగుతున్న ప్రతిష్టంభన

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి సీఎం రేవంత్రెడ్డి శుక్రవారం ఢిల్లీకి చేరుకుని తెలంగాణ పీసీసీ కార్యవర్గ కూర్పు సంగతి తేలుస్తారనుకున్న ఆశావహులకు మళ్లీ నిరాశే మిగిలింది. కానీ సీఎం పర్యటన అర్ధాంతరంగా వాయిదా పడింది. దీంతో ఆశావహులు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. మొన్నటి టూర్లో ఈ నెల 30న ఢిల్లీకి మళ్లీ రమ్మని పార్టీ పెద్దలు సూచించినట్లు వార్తలు వినవచ్చాయి. దీనిలో భాగంగా సీఎం, పీసీసీ చీఫ్ ఢిల్లీకి వెళ్తారని పార్టీ వర్గాలు భావించాయి. వారి పర్యటన వాయిదా పడడంతో పీసీసీ కార్యవర్గ కూర్పు పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొన్నటికి మొన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్తో భేటీ కూడా ఎలాంటి ముందడుగు లేదు. మరోవైపు సీఎంకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీ కనీసం అపాయింట్మెంటైనా ఇవ్వలేదు. పీసీసీ చీఫ్కు రాహుల్ అపాయింట్మెంట్ ఇచ్చినప్పటికీ, కేవలం అది పీసీసీ చీఫ్ ఫ్యామిలీ ఫొటోకే పరిమితమైంది. ఇలాంటి పరిణామాల తర్వాత 30న ఢిల్లీ వెళ్తారనుకుంటే.. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అపాయింట్మెంట్ ఖరారు కాలేదని, ఆ కారణంతోనే పర్యటన వాయిదా పడిందని తెలుస్తున్నది. మళ్లీ ఢిల్లీ పర్యటన ఎప్పుడో, తమకు పదవులు ఇచ్చేది ఎప్పుడో అన్న నైరాశ్యాన్ని ఆశావహులు చవిచూస్తున్నారు.

# డీఆర్డీఓ బాలకృష్ణ ను కలిసిన ఏపీఎం రవి వర్మ

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: భూపాలపల్లి డీఆర్డీఓగా నియమితులైన బాలకృష్ణను శుక్రవారం ఏపీఎంలో రవి వర్మ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మొగుళ్లపల్లి ఏపీఎం రవివర్మ, చిట్యాల మల్హార్ ఏపీఎంలు ఉన్నారు,



# 17 మంది మావోయిస్టుల లొంగుబాటు

- వీరిలో ఇద్దరు ఏసీఎం స్థాయి క్యాడర్, నలుగురు పార్టీ సభ్యులు
- మిగతా 11 మంది మిలీషియా సభ్యులు
- వివరాలు వెల్లడించిన భద్రాద్రి ఎస్పీ రోహిత్రాజు

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: కొత్తగూడెంలో 17 మంది మావోయిస్టులు లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ రోహిత్రాజు వివరాలు వెల్లడించారు. వరుసగా చోటుచేసుకుంటున్న ఎన్కౌంటర్ల కారణంగా వరుసగా మావోయిస్టు పార్టీ కీలక నేతల మరణాలు సంభవిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇక మావోయిస్టులు మనలేని పరిస్థితులు వచ్చాయి. మరోవైపు ఛత్తీస్గఢ్ దండకారణ్యంలో మావోయిస్టుల అరాచకాలు, అసాంఘిక కార్యకలాపాలను చూసి కిందిస్థాయి క్యాడర్ సభ్యులు, మిలీషియా సభ్యులు విసిగి వేసారిపోతున్నారు. ఈ క్రమంలోనే 17 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు ఏసీఎం క్యాడర్, నలుగురు పార్టీ సభ్యులు కాగా, మరో 11 మంది మిలీషియా సభ్యులు. గత వారంలో జిల్లా పోలీసులు సుమారు 20 మంది మావోయిస్టు పార్టీ సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 282 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ప్రభుత్వం వారందరికీ పునరావాసం కల్పించింది. ఆయా కుటుంబాలు నిలదొక్కుకునేందుకు ఆర్థికసాయమూ అందించింది.

# ప్రజా ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికీ న్యాయం

- మంత్రి కొండా సురేఖ
- వరంగల్ లో ప్రజా సమస్యలు పరిష్కరించిన మంత్రి

అక్షరదర్బార్, వరంగల్: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం ఆమె హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు హనుమకొండలోని తమ నివాసానికి చేరుకొని సమస్యలు మంత్రి సురేఖకు విన్నవించారు. ప్రతి సమస్య వింటూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ మంత్రి సురేఖ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల సంక్షేమం అభివృద్ధికు తెలిపారు. ప్రాధాన్యత ఇస్తూ పాలన పాలన సాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల ముందుకు సాగుతున్నాయని తెలిపారు.





# ప్రజల్లో ధైర్యం కలిగించడానికే కవాతు


**- ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు ప్రారంభించిన వరంగల్ సీపీ**

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రజలకు ధైర్యాన్ని కలిగించాడానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం హన్మకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి ఈ కవాతు ప్రారంభించారు. హన్మకొండ బస్టాండ్, బ్రాహ్మణవాడ, అలంకార్ జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడు రోజుల పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కవాతు ముఖ్య ఉద్దేశం ఎలాంటి అల్లర్లు, మత ఘర్షణలు తలెత్తినా తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు సహకారం అందిస్తూ ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఆర్ఏఎఫ్ డిప్యూటీ కమాండెంట్ సరస్వతి, హన్మకొండ ఏసీపీ నర్సింహారావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్ స్పెక్టర్లు సతీష్, రవికుమార్, సత్యనారాయణరెడ్డితో పాటు ట్రాఫిక్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వెలమ సంఘంలో ఎలక్షన్ వే'ఢీ'

- 1న ఉమ్మడి వరంగల్ జిల్లా సంక్షేమ సంఘం ఎన్నిక
- అధ్యక్ష పదవికి బరిలో ఇద్దరు అభ్యర్థులు
- మధుసూదన్ రావు వర్సెస్ వెంకటేశ్వర్ రావు
- కార్యవర్గ సభ్యుల పోటీలో 17 మంది



అక్షరదర్బార్, హనుమకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘంలో సంస్థాగత ఎన్నికల సందడి నెలకొంది. బరిలో నిలిచిన అభ్యర్థులు తమ గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పోటాపోటీ కార్యక్రమాలు జరుగుతుండటంతో ఈ ఎన్నికలు ఆసక్తి రేపుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఎన్నికల షెడ్యూల్ ఈనెల 4న వెలువడింది. జూన్ 1న హనుమకొండ హంటర్ రోడ్డులోని వెలమ సంక్షేమ సంఘ భవనంలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మే 23 నుంచి 24 వరకు నామినేషన్ల స్వీకరణ, 25న నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితా ప్రకటన జరిగింది. 26 నుంచి 28వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ, 28న సాయంత్రం అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల అధికారులు ప్రకటించారు. జూన్ 1న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు పోలింగ్ జరగనుంది. అయితే నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, సంయుక్త కార్యదర్శి పదవులతో పాటు నలుగురు కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైంది. ఉపాధ్యక్షులుగా టి శ్యాంసుందర్ రావు, తక్కళ్లపల్లి రవీందర్ రావు, పిన్నింటి బాలచందర్ రావు, ప్రధాన కార్యదర్శిగా కాకులమర్రి ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా సిద్దూరి స్వామిరావు, సంయుక్త కార్యదర్శిగా పల్లెపాటి విద్యాసాగర్ రావు, కార్యవర్గ సభ్యులుగా పుస్కూరి రఘు కుమార్, గండ్ర ప్రభాకర్ రావు, టి బలరామారావు, ఎం రవీందర్ రావు ఏకగ్రీవం అయ్యారు.

**- అధ్యక్ష పదవికి పోటీ**

సంఘం అధ్యక్ష పదవికి, ఎనిమిది మంది కార్యవర్గ సభ్యుల ఎన్నికకు పోటీ అనివార్యమైంది. అధ్యక్ష పదవికి పేరాల మధుసూదన్ రావు, నడిపల్లి వెంకటేశ్వరరావు బరిలో నిలిచారు. 8 మంది కార్యవర్గ సభ్యుల ఎన్నిక కోసం 17 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో పుల్లూరి బాబురావు, గుజ్జ గోపాల్ రావు, మేడవరపు కమలాకర్ రావు, నల్లాని లక్ష్మణ్ రావు, తాటిపర్తి రామచందర్ రావు, జలగం రంజిత్ కుమార్, వీరమనేని సోమేశ్వర్ రావు, పిన్నింటి వెంకటేశ్వర్ రావు, తక్కల్లపల్లి అమృత రావు, గండ్ర గోపాల్ రావు, చెన్నమనేని జయశ్రీ, పోలినేని పాండురంగారావు, లింగంపల్లి పాపారావు, వెల్ది శ్రీనివాస్ రావు, ఎన్నమనేని శ్రీనివాస్ రావు, ఎర్రబెల్లి శ్రీనివాస్ రావుతో పాటు ఎర్రబెల్లి రవీందర్ రావు ఉన్నట్లు తెలిసింది. అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న పేరాల మధుసూదన్ రావు, నడిపల్లి వెంకటేశ్వరరావు ప్యానెల్స్ బరిలో నిలిచాయి. గెలుపు కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రచారం నిర్వహిస్తున్నారు. అధ్యక్ష పదవికి బరిలో నిలిచిన అభ్యర్థులు పేరాల మధుసూదన్ రావు, నడిపల్లి వెంకటేశ్వర్ రావు పోటాపోటీగా ఆత్మీయ బంధువుల సమావేశాలు నిర్వహిస్తున్నారు. పోలింగ్ గడువు సమీపించడంతో సంఘంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. బరిలో ఉన్న అభ్యర్థుల్లో గెలుపు ఎవరిదనే చర్చ నడుస్తుంది.

# నవీన్ ను సత్కరించిన అనిల్



అక్షరదర్బార్, పర్వతగిరి: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం గ్రామస్తుడైన పరమేశ్వర హ్యాండీక్రాఫ్ట్ సర్వీస్ (పీహెచ్ సీ) ప్రైవేటు ప్రాజెక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ పడిదల నవీన్ కుమార్ శుక్రవారం పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకుబ్ షావలి దర్గాను దర్శించుకుని చాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ నవీన్ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ మొదటిసారిగా కుటుంబ సమేతంగా అన్నారం యాకూబ్ షావలి దర్గాను దర్శించుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ నాయక్, చిన్నపాక శ్రీనివాస్, లకావత్ నవీన్, విజేందర్ రెడ్డి, నవీన్, రంజిత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి

**బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్**



అక్షర దర్బార్, తొర్రూరు : జైహింద్ సభలో నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ భద్రతకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని, తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని జాతికి క్షమాపణలు చెప్పాలని బీజేపీ తొర్రూరు మండల మాజీ అధ్యక్షుడు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ డిమాండ్ చేశారు. పహల్గావ్ ఉగ్రదాడి తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చి ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ లో ఉన్న తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను పూర్తిస్థాయిలో ధ్వంసం చేసి వందమంది ఉగ్రవాదులను అంతం చేశారని అన్నారు. ఢిల్లీకి పోయి వచ్చిన ప్రతిసారి రేవంత్ రెడ్డి సొంతపార్టీ నేతల నుంచి తనను తాను రక్షించుకోవడానికి గల్లీలో చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని, రేవంత్ రెడ్డికి పోయే కాలం దగ్గర పడిందని అందుకే పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో గాడితప్పిన పాలన, ధాన్యం తడిసి మొలకెత్తి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ఫోకస్ పెట్టాలని హితవుపలికారు. నిరంతర అభివృద్ధి ప్రదాత భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని విమర్శించే అర్హత రేవంత్ రెడ్డికి లేదని హెచ్చరించారు.

# గుండెపోటుతో సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు మృతి



అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు పిట్టల రాజు (38) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం వ్యవసాయ పనులకు వెళ్లి మధ్యాహ్నం తర్వాత ఇంటికి తిరిగి వచ్చిన రాజు  తీవ్ర అస్వస్తతకు గురై మృతి చెందాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటీన ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఎంతోమంది క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చిన రాజు మృతి చెందడంతో మండలంలో విషాధ చాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు

## లింగ నిర్ధారణ పరీక్షలపై
# ఫిర్యాదు చేయండి

**- పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

- అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : లింగ నిర్ధారణ పరీక్షలపై ఫిర్యాదు చేయాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నిషేధమని చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అలాంటి




సమాచారం ఏదైనా తెలిస్తే 630 323 9891 నెంబర్ కు వాట్సప్ చేయాలని కోరారు అలాగే 104 181, 1098, 100 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్,  జిల్లా మాత శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి, పిఓ డాక్టర్ ఉమాదేవి మాస్ మీడియా అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బందులకు
# గురిచేయొద్దు

**- కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గణపురం మండలం బుర్రకాయల గూడెంలోని ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి  పరిశీలించారు. మొదటగా లక్ష్మారెడ్డిపల్లెలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యపు తేమ శాతాన్ని పరిశీలించి నిర్దేశిత శాతం తేమ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు  సూచించారు. గణపురం మండలం బుర్రకాయలగూడం వద్ద ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ ని పరిశీలించి మిల్లర్ తో మాట్లాడారు. శుక్రవారం వరకు 12,319  మంది రైతుల నుండి   74,425 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు  జరిగినట్లు తెలిపారు. గత సంవత్సరం ఈ  సీజన్ లో 43,990 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగిందని గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. దాన్యం కొనుగోలు  విలువ 172.66 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.68 కోట్లు చెల్లింపులు జరిగాయని అన్నారు.

## గ్రామ పరిపాలన అధికారి పోస్టులకు
# 130 మంది అర్హత

మహబూబాబాద్, అక్షర దర్బార్ : మహబూబాబాద్ జిల్లాలో గ్రామ పరిపాలన అధికారి పోస్టులకు (జీపివో) 130 మంది హాజరు కాగా (నూట పదిమంది) అర్హత సాధించారు. జిల్లా వ్యాప్తంగా (103) అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఈరోజు పూర్తి అయ్యింది.  ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన తర్వాత వారికి గ్రామాలకు కేటాయించబడునని, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. బ్రహ్మాచారి తెలిపారు, ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి ప్రణాళిక విజయవంతం

మహబూబాబాద్, అక్షర దర్బార్ : వేసవి కార్యాచరణ ప్రణాళికా విజయవంతంగా అమలు చేశామని  మహబూబాబాద్ సర్కిల్,  జె. నరేష్ , సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా  లోడ్  పెరిగే అవకాశం ఉన్న చోట్ల మన్నెగూడెం సబ్ స్టేషన్, గంగారాం , బొమ్మకల్ ,ఉప్పరిగూడెం   ప్రాంతాలలో  కొత్తవి 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్లు నెలకొల్పామని అన్నారు. ఎల్లంపేట్ , డోర్నకల్ ప్రాంతాలలో 5ఎంవీఏ నుండి 8ఎంవీఏ   పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా  పెంచడం జరిగిందని వివరించారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

- చివరి దశకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ
- జిల్లా అదనపు కలెక్టర్ వీర బ్రహ్మాచారి
- అమ్మాపురం, మాటేడు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



అక్షర దర్బార్,తొర్రూరు : రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, చివరి దశకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ చేరుకుందని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వీర బ్రహ్మాచారి అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మాపురం, మాటేడు గ్రామాలల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ వీర బ్రహ్మాచారి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, కేంద్రాల నిర్వాహకులు, రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో కేవలం 200 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కలదని, సాయంత్రంలోగా మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా మాటేడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్రాక్టర్ల ద్వారా రోడ్డుపైకి ధాన్యాన్ని తరలించి లారీలలో లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వారి వెంట సంబధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### టెన్త్ అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మహబూబాబాద్, అక్షర దర్బార్ : పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, అదనపు కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్ పట్టణం జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు లో పరీక్షా కేంద్రం కలదని, జూన్ 03 తేదీ నుండి 13 వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షా కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్స్ క్యాలిక్యులేటర్ తదితర వస్తువులను  అనుమతించబడవని తెలిపారు. పరీక్ష జరుగు సమయంలో ఆ ప్రాంతంలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని, 144 సెక్షన్ విధించడం జరుగుతుందన్నారు, పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ సిబ్బంది సానిటేషన్ చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని ఆయన కోరారు.  సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ఏసిజి శ్రీరాములు, డీఎం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళికను అమలు చేయాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

అక్షరదర్బార్, వరంగల్: ప్రభుత్వ ఆదేశానుసారం బల్దియా ద్వారా రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియాలోని మేయర్ ఛాంబర్ లో వందరోజుల ప్రణాళిక అమలు చేయు తీరుపై మేయర్ అధికారులతో సమీక్షించి సమర్థవంతంగా అమలు పరచుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జూన్ 2 నుంచి సెప్టెంబర్ 9 వరకు బల్దియా ద్వారా 100 రోజులపాటు చేపట్టే కార్యక్రమాల గురించి వివరిస్తూ బల్దియా వ్యాప్తంగా పచ్చదనం పరిఢవిల్లేలా 100 రోజుల కార్యక్రమంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, వర్షాకాలంలో నగరం ముంపు నివారణ చర్యలు భాగంగా గ్రేటర్ వరంగల్ లోని 36 ప్రధాన నాలాల్లో రూ.121 లక్షల వ్యయంతో కొనసాగుతున్న పూడికతీత పనులను పూర్తి చేయాలని,  ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రచారం నిమిత్తం



గోడలపై రాతలను మ్యూనాల్ పెయింటింగ్ లను వెయ్యడం ప్రదేశాలు గుర్తించాలని,  వరలనీరు సాఫీగా వెళ్లేలా చర్యల్లో భాగంగా నాలాల్లో ఉన్న బ్లాకే జ్ ప్రాంతాలను గుర్తించి మెష్ లు ఏర్పాట్లు చేయాలని, కార్పొరేషన్ పరిధిలో రెండు జంక్షన్ లను అభివృద్ధి సుందరీకరణ చేయాలని, హనుమకొండలోని బాలసముద్రం, వరంగల్ లో ఒక్కొక్కటి చొప్పున రెండు పార్కులను అభివృద్ధి చేయాలని, రహదారుల మరమ్మత్తులు ఏర్పడే గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చాలని, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి ఎలాంటి ప్రాణం నష్టం ప్రజలకు జరగకుండా చర్యలు తీసుకుంటూ, నోటీసులు జారీ చేసి శిథిలావస్థ నిర్మాణాలను తొలగించాలని, ఆరేళ్ల ద్వారా భువన్ సర్వే  నిర్వహించాలని, డీఆర్ ఎఫ్ సిబ్బంది తగినంత ఎక్విప్మెంట్, డి వాటరింగ్ పంప్స్, బోట్ లతో సిద్ధంగా ఉండాలని,  పారిశుధ్యం ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తూ అంతర్గత మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అన్ని మంచినీటి వనరులను పరిశుభ్రం చేయాలని, జీడబ్లుఎంసీలోని 125 ఈఎస్ఎల్ఆర్ లను, వాటర్ ట్రీట్మెంట్ క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ లెవెల్స్ పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోన, సీఎంహెచ్ ఓ రాజిరెడ్డి, ఇన్చార్జి ఎస్ ఈ శ్రీనివాస్, ఇంచార్జ్ సీపీ రవీందర్ రాడేకర్, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, డీఎఫ్ శంకర్ లింగం, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA  RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915